RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 20 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 404 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551




# ఫ్యూచర్ సిటీకి భద్రతా భరోసా

- ఇబ్రహీంపట్నంలో నూతన కార్యాలయానికి శ్రీకారం..
- డీజీపీ సీవీ ఆనంద్, సీపీ తరుణ్ జోషి హాజరు
- 4,337 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించిన కమిషనరేట్ పరిధి..
- మూడు లా అండ్ ఆర్డర్ జోన్లు, 22 పోలీస్ స్టేషన్లు
- ఇబ్రహీంపట్నంలో కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం
- మూడు జోన్లు.. 22 పోలీస్ స్టేషన్లతో భద్రతా వ్యవస్థ



హైదరాబాద్

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీకి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో విస్తరించనున్న పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కమిషనరేట్ ప్రారంభంతో ఫ్యూచర్ సిటీ పరిసర - మిగతా3లో



## భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారం
- సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో - మిగతా3లో

## భారత్ ఫ్రాన్స్ కాదు బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

- మా డిమాండ్ స్వేచ్ఛాయుత ఎన్నికలే: శశి థరూర్
- పాలన మార్పు కుట్ర ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది
- నిరసనలు, అల్లర్ల మధ్య తేడాను గుర్తించాలన్న కాంగ్రెస్ నేతలు

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు




- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
- నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన
- స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

హైదరాబాద్

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. - మిగతా3లో



## ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

- దేశంలో అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఐఎండీ అంచనా
- ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ వారం వాతావరణం పొడిగా ఉంటుంది
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షం పడుతుందని తెలిపింది.
- పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం

## ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ

- రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ
- రూ.20వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీ కోసం విజ్ఞప్తి

హైదరాబాద్

ఎల్‌నినో పరిస్థితిని సమీక్షిస్తూ తగిన నిర్ణయాలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాటికి శ్రీహరి సభ్యులుగా కేబినెట్ సబ్‌కమిటీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం సలహాదారు, మాజీ సీఎస్ రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా కేబినెట్ సబ్‌కమిటీని సమన్వయం చేస్తూ అవసరమైన వివరాలు అందిస్తారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం - మిగతా3లో

# పొదుపు బాటలో ప్రభుత్వం!

తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పగటి వేళల్లో - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే

- శాంతి ప్రయత్నాలకు క్షిపణులే రష్యా సమాధానమన్న జెలెన్‌స్కీ
- రష్యా దాడికి తాము ఎదురుదాడి చేయాల్సి వస్తోందని వెల్లడి
- మిత్ర దేశాల నుంచి క్షిపణి హెచ్చరికలు అందలేదన్న ఉక్రెయిన్

## ఫ్లైదుబాయ్ ఘటన: ఫ్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్



- ఫ్లైదుబాయ్ విమాన ఘటనపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్
- విమానాన్ని ఫ్లంబర్ కాపాడాడన్న ప్రచారాన్ని కెప్టెన్ వివరణ
- ఆ సమయంలో విమానాన్ని కాపాడటంపైనే నా దృష్టి ఉంది
- దాడి తర్వాత ఏం జరిగిందో పూర్తిగా గుర్తులేదని వెల్లడి

మహాన్ న్యూస్

# నవదుర్గ కిషన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గమ్మ తల్లి దుర్గాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా బోరేగాం గ్రామంలో వెల్లి విరిసిన భక్తి పారవశ్యం

**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక..తేదీ:19-10-2026** ముధోల్ మండల ప్రతినిధి, కత్తి దశరథ్ నిర్మల్ జిల్లా నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం బోరేగాంగ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామ ఆరాధ్య దైవం, భక్తుల ఇలవేల్పు అయిన శ్రీ దుర్గమ్మ తల్లి ఆలయంలో ఎనిమిదవ రోజైన దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం బోరేగాం మహిళల ప్రత్యేక పూజలు: ఉదయం వేళలో బోరేగాంగ్రామానికి చెందిన మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం చేసి తమ కుటుంబాల సుఖ సంతోషాల కోసం ప్రార్థించారు. సాయంత్రం అమ్మవారి మహా అలంకరణ - భక్తుల జయజయధ్వానాలు: సాయంత్రం బోరేగాం గ్రామంలో దుర్గమ్మ తల్లికి శాస్త్రోక్తంగా మహా అభిషేకం, విశేష పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ నిర్వహించారు. వందలాది మంది భక్తుల సమక్షంలో అమ్మవారికి మహా మంగళ హారతి ఇచ్చారు. "జై దుర్గమ్మ తల్లి" అంటూ భక్తులు చేసిన జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. అమ్మవారి దివ్య తేజస్సును దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. గ్రామ పెద్దల హాజరు: ఈ పవిత్ర కార్యక్రమంలో గాన్నోరా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, వీడీసీ చైర్మన్ మరియు వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా ఆర్కిష్ట కార్యక్రమం: ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే అర్కిష్ట కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా అమ్మవారి సన్నిధిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన బోరేగాం దుర్గమ్మ తల్లి చల్లని దీవెనలు తమపై ఎల్లవేళలా ఉండాలని భక్తులు వేడుకున్నారు





# సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ లమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (33) ఫిర్యాదులు అందాయి.



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి కి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శారదా దేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.దరెవెన్యూ శాఖ-- 22 , ఇతర శాఖలు - 11, మొత్తం 33 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

# చిలుకూరి దేవిపుత్ర గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



చిలుకూరి దేవిపుత్ర గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 24 ఏప్రిల్ 1952 రోజున అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం కాల్వపల్లి గ్రామంలో జన్మించినాడు ఇతని తల్లి సరోజనమ్మ తండ్రి ఆశీర్వాదం నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన దేవపుత్ర చాలా కష్టపడి 12వ తరగతి వరకు చదువుకున్నాడు తరువాత 1983లో జైల శాఖలో ఉద్యోగంలో చేరినాడు ఆడు తర్వాత రెవెన్యూ శాఖలో పనిచేసే డిప్యూటీ తాసిల్దారుగా పదవీ విరమణ చేసినాడు రచనలు ఇతని రచనలు ఆంధ్రప్రదేశ్ ఇండియా టుడే స్వాతి రచన ప్రస్థానం ఆంధ్రభూమి మయూరి ఆంధ్రప్రభ ఈనాడు నూతన ఆహ్వానం పత్రిక విపుల నవ్య వార్త ప్రజాసాహితి చతుర చినుకు ఆనంద జ్యోతి తదితర పత్రికలలో ప్రచురించబడ్డాయి ఇతని నవల శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆంధ్ర విశ్వవిద్యాలయం కథ బంధిని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు పాఠ్యాంశంగా ఉంచినారు ఇతని రచనలు ఆంగ్లం హిందీ మరాఠీ కన్నడ ఒరియా భాషల్లోకి అనువాదం చేయబడినారు మరణము ఇతడు 18 అక్టోబర్ 2016 రోజున అనంతపురంలో గుండెపోటుతో మరణించినాడు ఈరోజు వీరి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారత చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# దసరా, దీపావళి పండుగల సందర్భంగా, దేశవ్యాప్తంగా మరియు విదేశాలలో నివసిస్తున్న నేత కళాకారుల, వెనుకబడిన వర్గాల,

**చేనేత వస్త్రాలను ప్రేమించే మరియు ధరించే వినియోగదారుల కుటుంబ సభ్యుల, స్నేహితులకు మరియు బంధువులందరికీ మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.**



దేశంలోని. కార్పొరేట్ టెక్స్టైల్ మిల్లుల యాజమాన్యాలకు అక్రమ ఆర్థిక లబ్ది చేకూర్చుటకు, 1985 చేనేత రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘించి, మొత్తం చేనేత పరిశ్రమను నాశనం చేసి, మన దేశంలోని సుమారు 27 కోట్ల మంది చేనేత వృత్తి నిపుణులను మరియు అనుబంధ కార్మికుల ఉద్యోగాలను పూర్తిగా పోగొట్టి, వారి ఆకలి చావులకు, ఆత్మహత్యలకు దారితీసిన, చట్ట ఉల్లంఘనకారులైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైటెక్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని మరియు మానవత్వం కరువై 25 లక్ష ల జూరా 95 రిటైర్డ్ పెన్షనర్ల బలవంతపు మరణాలకు కారణమైన, గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని క్షమించమని కోరుతూ, వారి ఇరువురికీ సద్బుద్ధిని ప్రసాదించమని శక్తిమంతుడైన దేవుడిని ప్రార్థిస్తున్నాము. ఎ. వి. రమణ, రిటైర్డ్ డిఎమ్ఓ, ఆప్కో , అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు జాతీయ చేనేత మరియు వస్త్ర పరిశ్రమ ప్రజల సంక్షేమ మండలి. ?

# నిర్మల దేశ్ పాండే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




నిర్మల దేశ్ పాండే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 19 అక్టోబర్ 19 రోజున మరణము, 1 మే 2008 భారతదేశంలోని ప్రముఖ సామాజిక కార్యకర్త రాజ్యసభ సభ్యులు ఈమె మహారాష్ట్రలోని నాగపూర్ లో జన్మించింది ఆమె తండ్రి ప్రముఖ మరాఠీ రచయిత పివై దేశ్పాండే వినోబా భావే ప్రారంభించిన భూదాన ఉద్యమంలోనూ భారత్ పాక్ శాంతియాత్రలను టిబెట్ సమస్య పరిష్కారంలోనూ చురుగ్గా పాల్గొన్నది జీవితాంతం గాంధేయ మార్గానికి కట్టుబడి అభివాహ తరాలుగా కొనసాగింది సుమారు 60 సంవత్సరాల పాటు గాంధీ భావాలతో కొనసాగి, 1 మీ 2008 రోజున 77 సంవత్సరాల వయసులో తుది శ్వాస విడిచారు జననము 19 అక్టోబర్ 1929 జన్మాష్టలము నాగపూర్ మహారాష్ట్ర భారత దేశము మరణము, 1 మే 2008 రోజున వయసు 78 సంవత్సరములు సామాజిక సేవ జీవనం నిర్మల ఆదేశ్ పాండే 19 అక్టోబర్ 2029 రోజున మహారాష్ట్రలోని నాగపూర్ లో విమల పి వై దేశ్ పాండే దంపతులకు జన్మించింది తండ్రి ప్రముఖ మరాఠీ రచయిత విద్యాభ్యాసం స్థానికంగా నాగపూర్ లోని కొనసాగింది నాగపూర్ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ పట్టా పొందింది 1997 ఆగస్టులో తొలిసారిగా రాజ్యసభకు నియమితురాలు అయ్యింది మళ్లీ 2004లో జూన్లో రెండవసారి రాజ్యసభ సభ్యురాలుగా నియమితులు అయినారు సామాజిక ఉద్యమంలో పాత్ర 1952లో వినోబాభావే ప్రారంభించిన భూదాన ఉద్యమంలో నిర్మల దేశ్పాండే సామాజిక ఉద్యమంలో అడుగుపెట్టింది వినోబాభావే తో కలిసి 40 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసింది ఈ యాత్ర సమయంలో దాతల నుంచి అనేక వేల ఎకరాల భూములను సేకరించి పేద ప్రజలకు పంచిపెట్టారు శాంతి యాత్ర కాశ్మీర్ పంజాబ్లో మతకలహాలు తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు నిర్మల దేశ్ పాండే ఆ ప్రాంతాలను పర్యటించి ప్రజలకు శాంతి సందేశాలు అందించింది 1996లో భారత్ పాకిస్తాన్ శాంతి సదస్సులో పాల్గొన్నది టిబెట్టు సమస్య పరిష్కారానికి కూడా తన వంతు కృషిచేసిన మహనీయురాలు నిర్మల దేశ్ పాండే అవార్డులు 2006లో తిరుమల దేశ్పాండేను భారత ప్రభుత్వము పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించింది రాజీవ్ గాంధీ జాతీయ సద్భావన అవార్డు లభించింది మరణము జీవితమంతా గాంధీ వాదిగా ఉంటూ సామాజిక వాదిగా సేవలను అందించిన నిర్మల దేశ్పాండే 79 సంవత్సరంలో వయసులో, 1 మే 2008లో ఢిల్లీలో తుది శ్వాస విడిచినారు ఈరోజు నిర్మల దేశ్ పాండే గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ కేఎస్ గౌరవ అధ్యక్షులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# స్వర్గీయ బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ నేదునూరు గ్రామ వాస్తవ్యుడు నేను అభిమానించే నాయకుడు




తేదీ, 21,10,2026, బుధవారం రోజున స్వర్గీయులు ఏనగండ్ల ఆంజనేయులు గౌడ్ మాజీ సర్పంచ్ నేదునూరు గ్రామ వాస్తవ్యులు గారి దశదిన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరుకుంటూ ఆంజనేయులు గౌడ్ గారి అభిమాన నాయకుడు కర్నాటి మనోహర్ స్వర్గీయులు మాజీ సర్పంచ్ ఉత్తమ నాయకుడు మరియు వారి తండ్రిగారు స్వర్గీయులు సాంబయ్య గౌడ్ గారి కుమారుడు ఆంజనేయులు గౌడ్ గారి దశదిన కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్ గారి ఆత్మీయ మిత్రులు ఆత్మీయ సోదరులు మరియు ఆంజనేయులు గౌడ్ గారి కుటుంబ సభ్యులు ఆంజనేయులు గౌడ్ గారి కూతుళ్లు అల్లుళ్లు మనవలు మనవరాలు మరియు అభిమాన స్నేహితులు ముఖ్యంగా నేదునూరు గ్రామంలో ఆంజనేయులు గౌడ్ గారి ఆత్మీయ సోదరులు ముస్లిం మైనారిటీ సోదరులు అందరు కూడా హాజరుకావాలని మరియు అందరూ పాల్గొని ఆంజనేయులు గౌడ్ గారి ఆత్మ శాంతించాలని వారి యొక్క దశదిన కార్యక్రమంలో మీరంతా మేమంతా మనమంతా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అందరూ పాల్గొని అన్నగారి ఆత్మ శాంతించాలని అన్నగారికి మనందరము ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం ప్రకటించి పూల వర్షం కురిపించి అన్నగారిని సంతోషపరిచి తదుపరి కార్యక్రమంలో అందరూ కూడా భోజనాలు చేయవలసిందిగా కోరుతూ ఆంజనేయులు గౌడ్ అన్న గారికి ఆత్మీయ సోదరుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం, ముఖ్య గమనిక ఆంజనేయులు గౌడ్ గారి ఆత్మీయ సోదరులు ఆత్మీయ మిత్రులు కందుకూరు మండలం మరియు మహేశ్వరం మండలం మరియు హైదరాబాదులో ఉన్నటువంటి పాత స్నేహితులు అందరూ పాల్గొని అన్న గారి ఆత్మ శాంతించాలని అన్నగారు మీరు ఏ లోకంలో ఉన్న మీ ఆత్మ శాంతించాలని కోరుకుంటూ భగవంతుడని వేడుకుంటున్నాను మరి ముఖ్యంగా అన్నగారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించాలని అలాగే వారి కుటుంబ సభ్యులు భార్య బిడ్డలు కొడుకులు కోడళ్ళు మనవళ్లు మనవరాలు అందరిని ఆ భగవంతుడు ముందుండి నడిపించాలని కోరుకుంటూ అన్న గారి అభిమాని కర్నాటి మనోహర్ మహేశ్వరం

# చిత్రపటం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు దసరా శుభాకాంక్షలు.




**మహాను న్యూస్ అక్టోబర్ 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ ;... బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీ మైసి గారి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అగ్రశ్రేణి నాయకులకు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ నాయకులకు మహిళలకు, యువకులకు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన శ్రేణులకు, రాష్ట్ర ప్రజలందరికీ మహార్నవమి( దసరా ) శుభాకాంక్షలు తెలియజేశారు

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 9 వ రోజు శ్రీ మహిషాసురమర్ధిని దేవి రూపంలో ఘనంగా పూజలందుకున్న దుర్గామాత..





**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేది :19-10-2026. ( కుబీర్ మండల ప్రతినిధి). నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా 9 వ రోజు శ్రీ మహిషాసురమర్ధిని దేవి స్వరూపంలో అంగర వైభవంగా ఘనంగా పూజలందుకున్న దుర్గామాత. మహాలయ అమావాస్య (పెత్రుమాస) రోజున ప్రారంభమైన ఈ దుర్గాదేవి నవరాత్రులు దాదాపు 9 రోజుల పాటు. నియమ నిష్ఠలతో, 9 రోజులు ఉపవాస దీక్ష లతో ,ధూపదీప నైవేద్యాలతో వేదపండితుల మధ్య పత్యేక పూజలందుకుని దుర్గామాత సోమవారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు మంగళహారతులతో పెద్ద సంఖ్యలో పాల్గొని కోరిన కోరికలు తీరాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు.

# కంది మండల కేంద్రంలో దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్:19** జై భవానీ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన ఎమ్మెల్యే సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో జై భవానీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు తొలగిపోవాలని, కరువు కాటకాలు రాకుండా, విద్యుత్, తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రజలంతా ప్రశాంతమైన జీవితం గడపాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజల కష్టాలు తొలగిపోయి, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్ , శంకర్ గౌడ్, ఆనంద్ రావు, రవికుమార్, నందకిషోర్, వీరేశం, జంగయ్య, గౌస్, నవాజు,మురళి, భవానీ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# యలమంచిలి రాధాకృష్ణమూర్తి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఎలమంచిలి రాధాకృష్ణ మూర్తి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం రాధాకృష్ణ మూర్తి గారి మరణము 19 అక్టోబర్ 2013 రోజున మరణించినారు వై ఆర్ కె గా ప్రసిద్ధి చెందినాడు ఈయన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్ కు చెందిన ఒక భారతీయ వైద్యుడు మరియు రాజకీయ నాయకుడు డాక్టర్ వై రాధాకృష్ణమూర్తి రాజ్యసభ సభ్యులు పదవీకాలం 1996 నుండి వరకు వ్యక్తిగత వివరాలు పుట్టింది జమిడింట గ్రామం కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశం మరణము 19 అక్టోబర్ 2013 మరణ స్థలము హైదరాబాద్ తెలంగాణ భారతదేశం పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ వృత్తి వైద్యుడు విద్యార్థి సంవత్సరాలు వై ఆర్ కె విద్యార్థి ఉద్యమంలో కార్యకర్తగా ఉన్నారు ఆయన విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాతో సంబంధం ఏర్పరచుకున్నారు తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఆయన నివాసాన్ని అజ్ఞాత కమ్యూనిస్టు నాయకులకు ఆశ్రయం కల్పించడానికి మరియు తిరుగుబాటు ధరల కోసం ఆయుధాలను నిల్వ చేయడానికి ఉపయోగించినాడు ఆయన 1951లో విశాఖపట్నంలో వైద్య విద్యను పూర్తి చేసినారు మరుసటి సంవత్సరం ఆయన ఖమ్మంకు మారినారు జైలులో ఉన్న అభ్యర్థి వై ఆర్ కె ఐదు సార్లు జైలుకు వెళ్లాడు ఎమర్జెన్సీ కాలంలో జైలులోనే ఉంటూ 97 లోక్సభ ఎన్నికలలో పోటీ చేయడానికి ఆయన నామినేషన్ పత్రాలు దాఖలు చేసినాడు ఆయన ఖమ్మం లోక్సభ స్థానానికి సిపిఐఎం అభ్యర్థిగా పోటీ చేసి, 1,22,628, ఓట్లతో నియోజకవర్గ ఓట్లలో 30% రెండవ స్థానంలో నిలిచినాడు పార్లమెంటేరియన్ వై ఆర్ కె 1993లో సిపిఐఎం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా అయ్యాడు 1996లో వై ఆర్ కె రాజ్యసభకు భారత పార్లమెంటు ఎగువ సభ ఎన్నికయ్యారు రాజ్యసభలో ఆయన వైద్య మరియు ఆరోగ్య పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు పార్లమెంటు కమిటీ సభ్యుడుగా ఆయన విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్థాపన కోసం పనిచేశాడు మరుసటి సంవత్సరం ఆయన సిపిఐఎం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో చేర్చబడ్డాడు నక్సల్ సమస్య నక్సలైట్ తిరుగుబాటుకు రాజకీయ పరిష్కారం కోసం వై ఆర్ కె వాదించినాడు 2004లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్కెట్ అండ్ లెనిస్ట్ పీపుల్స్ వార్ మధ్య కాల్పుల విరమణను పర్యవేక్షించడానికి ఏర్పాటుచేసిన 20 మంది సభ్యుల పర్యవేక్షణ కమిటీలో వై ఆర్ కె ను కూడా చేర్చినారు అయితే సిపిఐఎం ఈ కమిటీలు పాల్గొనడాన్ని వ్యతిరేకించి వై ఆర్ కె ను దాని నుంచి ఉపసంహరించుకుంది తర్వాత సంవత్సరం వృద్ధాప్యత కారణంగా వై ఆర్ కె రాజకీయ పదవులకు రాజీనామా గుర్తై తొమ్మిది రోజుల తర్వాత మరణించినాడు అప్పటికి ఆయన వయసు 85 సంవత్సరాలు ఆయన పార్థీవ దేహాన్ని ఖమ్మంకు తరలించి మంచి కంటి పవన్లో ఉంచినారు 2013 అక్టోబర్ 20 తేదీన ఆయన పార్టీ దేహానికి అంతక్రియలు జరిపినారు వివిధ పార్టీలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు అలాగే



పెద్ద సంఖ్యలో సిపిఐఎం కార్యకర్తలు తమ నివాళులు అర్పించడానికి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఈరోజు ఎలమంచిలి రాధాకృష్ణమూర్తి గారి వర్ధంతి సందర్భంగా మరొక్కసారి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి టిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## నా మహేశ్వరం గ్రామ ప్రజానీకానికి యువకులకు యువతులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ మీ కర్నాటి మనోహర్

తేదీ, 21,10,2026, రోజున



విజయదశమి సందర్భంగా నా మహేశ్వరం ప్రజానీకానికి నా మహేశ్వరం లో ఉన్నటువంటి యువకులకు యువతులకు విద్యార్థులకు విద్యార్థినిలకు మరియు నాకు అత్యంత సన్నిహితులుగా ఉంటున్న నా స్నేహితులకు మరియు నేను మామ అని పిలువబడు మామలకు నేను మనవడా అని పిలవబడు మన వల్లకు మరియు నేను తాత అని పిలవబడు తాతలకు నేను అమ్మమ్మ అని పిలువబడు అమ్మమ్మలకు నేను నాయనమ్మ అని పిలువబడు నాయనమ్మలకు నేను కాక అని పిలువబడు కాకలకు నేను చిన్నమ్మ అని పిలవబడు చిన్నమ్మలకు నేను బావమరిది అని పిలవబడు బావమరుదులకు మరియు అక్క అని పిలవబడు అక్కలకు బావ అని పిలువబడు బావలకు రకరకాల వరుసలతో నేను అందరినీ ఎంతో ఆప్యాయతగా ఎంతో ప్రేమగా ప్రతి రోజు వందల మందిని పలకరిస్తూ వారందరికీ కూడా చేదోడు వాదోడుగా ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత రోగులకు 24/7 సేవలందిస్తూ ఎవరికైనా నిమ్స్ హాస్పిటల్ కానీ గాంధీ హాస్పిటల్ కానీ ఉస్మానియా హాస్పిటల్ గాని హైదరాబాదులో ఉన్నటువంటి ప్రతి హాస్పిటల్ లో నాకు చాలామంది పరిచయమున్న డాక్టర్లు మరియు పరిచయం ఉన్న అధికారులు ఉన్నందువలన వారి యొక్క సహాయ సహకారాలతో వారి ఆశీర్వాదాలతో నా మహేశ్వరం గ్రామమే కాదు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండి నడిపిస్తున్న మీ ముద్దుబిడ్డ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరి ఈ సంవత్సరం విజయదశమి సందర్భంగా మీరందరూ మేమందరు మనమందరము మంచిగా ఉండాలని ఘన విజయాలు సాధించాలని కోరుకుంటూ మరియు ఈ విజయదశమి రోజు నుండి మన మండల ప్రజలకు మహేశ్వరం ప్రజానీకానికి శుభవార్త తెలియపరుస్తా ఉన్నాను నేను మరియు నా తమ్ముడు వత్తుల రఘుపతి మేమిద్దరము ఎంతో కష్టపడి రెండు సంవత్సరముల నుండి సుదీర్ఘ పోరాటం చేసినందువలన మన ముఖ్యమంత్రివర్యులు గారు మన యువ ముఖ్యమంత్రివర్యులు మన ప్రాంతవాసి మన కల్వకుర్తివాసి మన నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా మహేశ్వరం గడ్డ అనే నిదానంతో ఈరోజు ఆంధ్రజ్యోతి దినపత్రికలో మొత్తం మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి 32 గ్రామాలను అవే కాకుండా తుక్కుగూడలో మునిసిపాలిటీ పరిధిలోని మంకల్ మరియు తుక్కుగూడ సర్దార్ నగర్ కొంగర కుర్దు తదితర గ్రామాలను అన్నింటిని ఫ్యూచర్ సిటీలో భవిష్య నగరిలో కలిపినందుకు యువ ముఖ్యమంత్రివర్యులకు అభినందనలు శుభాకాంక్షలు మరియు దసరా సందర్భంగా మా మండల ప్రజలకు అందరికీ ఒక శుభవార్త చెప్పిన యువ ముఖ్యమంత్రివర్యులకు మా మహేశ్వరం మండలం తరపున శిరస్సు వంచి నమస్సుమాంజలు తెలియపరుస్తూ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మరియు అధ్యక్షుడు వత్తుల రఘుపతి మేమిద్దరము సంయుక్త ప్రకటన చేస్తున్నాము సంతోషకరమైన విషయం విజయదశమి రోజు విజయం సాధించిన మేమిద్దరం వత్తుల రఘుపతి జేఏసీ చైర్మన్ కర్నాటి మనోహర్ జేఏసీ గౌర అధ్యక్షుడు మేమిద్దరము సుదీర్ఘ పోరాటం చేసి ఆలు పెరుగని యోధుల వలె ఎవ్వరు చెప్పిన వినకుండా మా ఇద్దరిని చాలా అవహేళన చేసిన వారు కూడా ఉన్నారు మీ ఇద్దరితోని ఏమైతది అని చాలామంది మమ్మల్ని కించపరిచినారు వారి మాటలను కూడా మేము లెక్కచేయకుండా ధర్నాలు నిర్వహించినాము ర్యాలీలు నిర్వహించినాము 500 బైక్ ర్యాలీలతో మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం నుండి కలెక్టరేట్ ఆఫీస్ వరకు ర్యాలీ తీయడం వలన ధర్నాలో కూర్చున్నందువలన ముఖ్యమంత్రి గారు స్పందించి మొత్తం మహేశ్వరం లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీలను అన్నింటిని కూడా ఫ్యూచర్ సిటీలో భవిష్య నగరంలో కలిపినందుకు మరొక్కసారి యువ ముఖ్యమంత్రివర్యులకు శిరస్సు వంచి నమస్సుమాంజలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితులు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి, ఫ్యూచర్ సిటీ జేఏసీ వర్ధిల్లాలి ఫీచర్ సిటీ జేఏసీ ఐక్యత వర్ధిల్లాలి

## ఈ రోజు చాక్ పల్లి గ్రామంలో గౌతం బుద్ధ యూత్



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 19-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయ దశమి (మానాయి ) రోజున అంబేద్కర్ గారు బౌద్ధ మతంలో చేరినా ధర్మచక్ర పరివర్తన దివస్ ను ఘనంగా జరిపారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బ్యాగరి సతీష్ గారు, అలాగే గౌతం బుద్ధ యూత్ అధ్యక్షుడు అడ్డీగ అశోక్ గారు, గ్రామ సర్పంచ్ మ్యాధారి సుధాకర్ గారు, పంచాయతీ కార్యదర్శి నరేష్ గారు, వార్డు సభ్యుడు బి. ప్రకాష్, మరియు యూత్ సభ్యులు ఎస్ టి డి సాయన్న, బి . చిట్టి బాబు, ఏ . చిన్న సాయన్న, ఏ . పెంటన్న, బి . అశోక్, ఏ . రవి, ఏ . సాయి నాథ్, ఏ . ప్రశాంత్, ఏ . భోజన్న , ఏ సాయన్న, బి . గంగారామ్ , ఏ . సాయన్న కేకే , నజీర్ గారు మరియు తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ వజ్రష్ యాదవ్ జన్మదిన వేడుకలు.



**మహాను న్యూస్ అక్టోబర్ 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** మన ప్రియతమ నాయకులు మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ గారి జన్మదినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి వజ్రష్ యాదవును శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకలు నాయకులు కార్యకర్తలు సమీక్షంలో జన్మదిన ఉత్సవం జరిగాయి ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు . అదేవిధంగా శ్రీ కొలను హనుమంత రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని అనేక డివిజన్లలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమిటీ నాయకులు డిసిసి సభ్యులు జిల్లా సాయి నాయకులు నియోజకవర్గ నాయకులు డివిజన్ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్సీ, ఎస్టి.. ఎన్ ఎస్ యు ఐ, .. ఐ ఎన్ టి యు సి విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్ జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డికి ఘన సత్కారం

శాలువాతో సన్మానించి భగవద్గీత అందజేసిన
చేవెళ్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్



**చేవెళ్ల అక్టోబర్ 19 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్** న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డ సత్తా - యువతకు స్ఫూర్తిగా మనీషా అనంత్ రెడ్డికి - అభినందనల వెల్లువ న్యాయవ్యవస్థలో తన ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న యువ న్యాయవాదిని, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆదివారం మహాలింగాపురం గ్రామంలోనీ ఆమె నివాసంలో వెంకటేష్ మనీషా అనంత్ రెడ్డినీ కలిసి, శాలువాతో సత్కరించి, పవిత్ర భగవద్గీత పుస్తకాన్ని బహూకరించి అభినందనలు తెలిపారు. న్యాయం, ధర్మం, సత్యం అనే భగవద్గీత సూత్రాలను ఆమె తన న్యాయ ప్రస్థానంలో పాటించాలని ఆకాంక్షించారు. యువతకు స్ఫూర్తి: ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ... "మనీషా అనంత్ రెడ్డి చిన్న వయసులోనే కష్టపడి చదివి, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. ముఖ్యంగా బీసీ, మహిళా వర్గాలకు ఆమె ఒక స్ఫూర్తి. ఆడపిల్లలు చదువుకుంటే ఏ స్థాయికి ఎదగగలరో ఆమె నిరూపించారు. న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డగా ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందించడంలో తనదైన ముద్ర వేయాలని కోరుకుంటున్నాం. ఆమెకు భగవద్గీత ఇవ్వడం వెనుక కారణం ఏమిటంటే, న్యాయమూర్తి ఎప్పుడూ ధర్మాన్ని వీడకూడదు. కృష్ణుడు అర్జునుడికి చెప్పినట్లుగా ధర్మాన్ని నిలబెట్టాలి" అని తెలిపారు.మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ తనను కలిసి సత్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాజ్యాంగానికి లోబడి, నిష్పక్షపాతంగా న్యాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అభినందనల వెల్లువ మనీషా అనంత్ రెడ్డి ఎంపిక పట్ల చేవెళ్ల నియోజకవర్గంలోని న్యాయవాదులు, బీసీ సంఘం నాయకులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సత్కార కార్యక్రమంలో బౌరంపేట రామ్మోహన్ రెడ్డి ,పలువురు బీసీ సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీ కార్యాలయ స్థలాన్ని కాపాడాలి

ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి: ఎం.ఏ. రెహమాన్






**మహాన్ న్యూస్, సంగారెడ్డి:** సంగారెడ్డి పట్టణంలోని నారాయణరెడ్డి కాలనీ, మార్క్స్ నగర్లో మంజీరా టవర్స్ పక్కన, మోర్ సూపర్ మార్కెట్ వెనుక ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడి తిరిగి తమకు అప్పగించాలని సీపీఐ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఏ. రెహమాన్ మున్సిపల్ కమిషనర్ను కోరారు. 1985 ప్రాంతంలో కామ్రేడ్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ భూపోరాటం చేసి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు సాధించిందని తెలిపారు. అదే సమయంలో పార్టీ కార్యాలయం కోసం సుమారు 250 గజాల స్థలాన్ని కేటాయించారని పేర్కొన్నారు. గతంలో రెండు గదులతో ఉన్న కార్యాలయం, పట్టణ కార్యదర్శి కామ్రేడ్ వాజీర్ బేగ్ మరణం అనంతరం నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు కార్యాలయాన్ని కూల్చివేసి, ఆ స్థలంలో టిఫిన్ సెంటర్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు వెంటనే విచారణ జరిపి స్థలాన్ని పరిరక్షించాలని, ఆక్రమణకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై అక్టోబర్ 12, 2026న జిల్లా అధికారులకు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు, గ్రీవెన్స్ ఐడీ 12102600052 అని ఎం.ఏ. రెహమాన్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంగారెడ్డి మండల తహసీల్దార్ కూడా ఈ సమస్యపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీ దుర్గాదేవి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా 5 సంవత్సరలు







**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :19-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలంలో మల్లికార్జున కాలనీ గత 5 సంవత్సరాలుగా తాము ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ శ్రీ దుర్గా దేవిని కొలుస్తూ నవరాత్రులు. ఈరోజు అమ్మవారిని మొదటిరోజు పాలతో అభిషేకం చేస్తూ. రెండవ రోజు గాయత్రి మంత్రాలతో. మూడవరోజు అన్నపూర్ణ మాతతో. నాలుగవ రోజు చెండి. ఐదవ రోజు లలిత దేవి మాతతో జరుపుకొని. ఇలా తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో దేవుని ఆరాధిస్తూ ఇలా తొమ్మిది రోజులు జరుపుకొని దసరా రోజు కొన్ని ఊళ్ళల్లో దసరా రోజు నిమగ్నం చేస్తారు కానీ నర్సాపూర్ జి లో దసరా రోజు శ్రీ దుర్గా దేవి మాత రోజున మన ఊర్లోనే ఉండాలని తెల్లారి నిమగ్నం చేయడం జరుగుతుంది సమితి సభ్యులు అందరూ కలిసికట్టుగా ఊరంతా తిరుగుతూ శోభాయాత్రను తమ నాట్యాలతో శ్రీ దుర్గా దేవి మాతను తరలిస్తారు తర్వాత నిమగ్నం జరుగుతుందినలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు పాదాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

# సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 19 అక్టోబర్ 19 రోజున మరణము 21 ఆగస్టు 95 రోజున ఒక భారతీయ అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త నక్షత్రాల నిర్మాణం మరియు పరిణామం కోసం ముఖ్యమైన భౌతిక ప్రక్రియలపై ఆయన చేసిన సైద్ధాంతిక అధ్యయనాలకు గాను ఆయన 1983 భౌతిక శాస్త్ర నోబెల్ బహుమతిని పంచుకున్నాడు నక్షత్ర పరిణామం పై ఆయన చేసిన గణిత విశ్లేషణకు భారీ నక్షత్రాల తర్వాత పరిణామ దశలకు సంబంధించిన అనేక ప్రస్తుత సైద్ధాంతిక నమూనాలకు దారితీసింది చంద్రశేఖర్ పరిమితి ఒక శ్వేత మరుగుజ్జు యొక్క గరిష్ట ద్రవ్యరాశిని 1.44 సౌర ద్రవ్యరాశిలు వివరిస్తుంది దీనికి పైన ఒక నక్షత్ర అవశేషం కుప్పకూరి న్యూట్రాన్ నక్షత్రం లేదా బ్లాక్ హోల్ గా ఏర్పడుతుంది చంద్ర ఎక్స్రే అబ్జర్వేటరీ సహా అనేక భావాలను సంస్థలు మరియు ఆవిష్కరణలు ఆయన పేరు పెట్టారు పుట్టింది 19 అక్టోబర్ 19 లాహోర్ పంజాబ్ బ్రిటిష్ రాజ్ భారతదేశం మరణము 21 ఆగస్టు 95 వయసు 84 సంవత్సరంలో మరణ స్థలము చికాగో ఇల్లీ నాయిస్ చికాగో యూఎస్ పౌరసత్వం భారతదేశం 19 నుండి 1947 భారతదేశం 1947 నుండి 1953 స్టేట్ 1953 నుండి 1995 వరకు విద్య మద్రాస్ విశ్వవిద్యాలయం బీఎస్సీ ట్రినిటీ కాలేజ్ కేం బ్రిడ్జ్ ఎంఎస్సీ పిహెచ్డి ప్రసిద్ధి చెందింది చంద్రశేఖర్ పరిమితి చంద్రశేఖర్ సంఖ్య చంద్రశేఖర్ ఘర్షణ చంద్రశేఖర్ సమీకరణం చంద్రశేఖర్ ఫెర్మి పద్ధతి చంద్రశేఖర్ ఫ్రైడ్ మాన్ షూట్స్ అస్థిరత చంద్రశేఖర్ ఫేజ్ సమీకరణాలు చంద్రశేఖర్ తరంగాలు వాచేలోరు చంద్రశేఖర్ సమీకరణం కామర్స్ చంద్రశేఖర్ సమీకరణం చంద్రశేఖర్ క్యాండిల్ ఫంక్షన్ చంద్రశేఖర్ యొక్క హెచ్ ఫంక్షన్ చంద్రశేఖర్ పరివర్తన చంద్రశేఖర్ టెన్నార్స్ చంద్రశేఖర్ విరియల్ సమీకరణాలు స్కాన్బర్గ్ చంద్రశేఖర్ పరిమితి చంద్రశేఖర్ శ్వేత మరుగుజ్జు సమీకరణం చంద్రశేఖర్ ధ్రువీకరణ చంద్రశేఖర్ అల్లూరితం చంద్రశేఖర్ యొక్క ఎక్స్ మరియు వై ఫంక్షన్ విభిక్ష ఆర్డినేట్ పద్ధతి జాబితా రూపంలో ఇతరులు జీవిత భాగస్వామి లలిత దొరై స్వామి వివాహము 1936 కుటుంబము చంద్రశేఖర్ కుటుంబం అవార్డులు ఎఫ్ ఆర్ ఎస్ 1944 ప్రైస్ 1948 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి 1983 కోప్లీ పథకం 1984 జాతీయ విజ్ఞాన పథకం 1966 రాయల్ మోడల్ 1962 పద్మ విభూషణ్ 1968 హై నే మాన్ బహుమతి 1974 మార్సెల్ గ్రాస్ మాన్ అవార్డు 1994 శాస్త్రీయ వృత్తి క్షేత్రాలు ఖగోళ భౌతిక శాస్త్రం సాధారణ సాపేక్షత ద్రవ గణిత శాస్త్రం వికిరణం క్వాంటం సిద్ధాంతం పని ప్రదేశాలు చికోగా విశ్వవిద్యాలయం ఎక్స్ అబ్జర్వేటరీ బాలిస్టిక్ రీసెర్చ్ లేబరేటరీ విశ్వవిద్యాలయం థిస్ ఇస్ ఫాలో టాపిక్ పంపిణీలు 1933 డాక్టరు సలహా గారు రాల్ఫ్ హెచ్ పార్లర్స్ ఆర్థర్ హెడ్డింగ్ డన్ డాక్టరేట్ విద్యార్థులు డోనాల్డ్ డివైడ్ పోస్టర్ బ్రో ముంచు రోలాండ్ విన్నన్ క్రిస్టియన్ సౌభాటి అన్ని బార్బరా అండర్ హీట్ ఆర్థర్ కోడ్ సురేందర్ కుమార్ డెహ్రాన్ చివరి బ్రిటిష్ రాజ్ కాలంలో జన్మించిన చంద్రశేఖర్ తన జీవితకాలంలో భౌతిక శాస్త్రంలోని అనేక రకాల సమస్యలపై పనిచేశారు నక్షత్ర నిర్మాణం శ్వేత మరుగుజ్జులు నక్షత్ర గణిత శాస్త్రం స్తూకాస్టిక్ ప్రక్రియ రేడియేటివ్ ట్రాన్స్ఫర్ హైడ్రోజన్ అయాన్ యొక్క క్వాంటం సిద్ధాంతం హైడ్రోడైనమిక్ మరియు హైడ్రో మాగ్నెస్టిక్ స్థిరత్వం టర్బో లెన్స్ సమతోల్యం మరియు దీర్ఘ వృత్తాకార సమతౌల్య ఆకృతులు స్థిరత్వం సాధారణ సాపేక్షత బ్లాక్ హోల్స్ యొక్క గణిత శ్రద్ధాంతం మరియు ఢీకొంటున్న గురుతత్వకర్షణ తరంగాల సిద్ధాంతం వంటి అంశాలపై సమకాలిన అవగాహనకు ఆయన దోహదపడ్డారు కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో శ్వేతా మరగుజ్జు నక్షత్రాల నిర్మాణాన్ని వివరించి ఒక సైద్ధాంతిక నమూనా అని ఆయన అభివృద్ధి చేశారు ఈ నమూనా వాటి క్షీణించిన పదార్థాన్ని ఏర్పరిచే ఎలక్ట్రానికల్ వేగంతో ద్రవ్యరాశిలో వచ్చే సాపేక్ష వైవిధ్యాలను పరిగణలోకి తీసుకోండి పాలపుంతలలోని గురుత్వాక్షర క్షేత్రాలు గెలాక్సీ కేంద్రం చుట్టూ తిరిగే నక్షత్రాలపై చూపే ప్రభావాలను పరిగణలోకి తీసుకోవడం ద్వారా జాన్ ఓర్పు మరియు ఇతరులు మొదటగా వివరించిన నక్షత్ర గతి శాస్త్ర నమూనాను చంద్రశేఖర్ సవరించినారు ఈ సంక్షిప్త మైన గతిశీల సమస్యకు ఆయన కనుగొన్న పరిష్కారంతో 20 పాక్షిక అవకల సమీకరణ సమితి ఉంది ఇది ఆయన గతిశీల ఘర్షణ అని పిలిచే ఒక కొత్త పరిణామాన్ని వివరిస్తుంది ఈ ఘర్షణకు నక్షత్రం వేగాన్ని తగ్గించడం మరియు నక్షత్ర నమూనాలను స్వీకరించడంలో సహాయపడటం అని రెండు రకాల ప్రభావాలు ఉన్నాయి చంద్రశేఖర్ ఈ విశ్లేషణను నక్షత్రాల మధ్య మాధ్యమానికి విస్తరించి గెలాక్సీ వాయు మరియు ధూళి మేఘాలు చాలా అసమానంగా పంపిణీ చేయబడి ఉన్నాయని చూపించాడు చంద్రశేఖర్ మద్రాసులోని ప్రస్తుతం చెన్నై ప్రెసి డటటన్సీ కళాశాలలో మరియు కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు చికోగా విశ్వవిద్యాలయంలో దీర్ఘకాలం ప్రొఫెసర్గా పనిచేసిన ఆయన తన అధ్యయనాలలో కొన్నింటిని అద్వటజరీ చేశారు మరియు 1952 నుండి 1971 వరకు డి అప్రో ఫిజికల్ జర్నల్ కు సంపాదకుడిగా పని చేసినాడు ఆయన 1937 నుండి 1955లో 84 సంవత్సరాల వయసులో మరణించే వరకు చికాగోలో అధ్యాపక బృందంలో ఉన్నారు మరియు మోర్టల్ డిహాల్ డిస్టిక్ మిషన్ సర్వీస్ ప్రొఫైల్ ఆఫ్ థియరిటికల్ హాస్టల్ గా ఉన్నారు ప్రారంభ జీవితం చంద్రశేఖర్ 19 అక్టోబర్ 1910 రోజున బ్రిటిష్ రాజ్ ప్రస్తుత పాకిస్తాన్ కాలంలోని లాహోర్లో ఒక తమిళ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు ఆయన తల్లిదండ్రులు సీతా బాలకృష్ణ మరియు సి సుబ్రహ్మణ్యం అయ్యర్ చంద్రశేఖర్ పుట్టినప్పుడు ఆయన తండ్రి వాయువ్య రైల్వే డిప్యూటీ ఆడిటర్ జనరల్ గా లాహోర్లో పనిచేస్తున్నాడు చంద్రశేఖర్ను చంద్ర అని పిలిచేవారు ఆయనకు రాజ్యలక్ష్మి మరియు బాల పార్వతి అనే ఇద్దరు అక్కలు విశ్వనాథన్ బాలకృష్ణ మరియు రామనాథన్ అనే ముగ్గురు తమ్ములు మరియు శారదా విద్యా సావిత్రి మరియు సుందరి అనే నలుగురు చెల్లెలు ఉన్నారు ఆయన పిల తండ్రి భారతీయ భౌతిక శాస్త్రవేత్త మరియు నూహెల్ బహుమతి గ్రహీత సివి రామన్ ఆయన తల్లి ఏదోపరమైన అన్వేషకురాలు అంకితమైన వారు హేన్రిక్ ఇబెన్స్ రచించిన తమిళంలోకి అనువదించినారు మరియు చిన్న వయసులోనే చంద్రుడిలో ఏదో విజ్ఞానాన్ని రే కీర్తించిన ఘనత ఆమెకే దక్కుతుంది ఆ కుటుంబం 1916 లో లాహోర్ నుండి అలహాబాద్ కు తరలివచ్చి చివరకు 1918 లో మద్రా సులో స్థిరపడ్డారు చంద్రశేఖర్ 12 సంవత్సరాల వయసు వరకు ఇంట్లోనే చదువుకున్నారు మాధ్యమిక పాఠశాలలో అతని తండ్రి అతనికి గణితం మరియు భౌతిక శాస్త్రం బోధించగా అతని తల్లి అతనికి తమిళం బోధించినారు అతను హిందూ ఉన్నత పాఠశాలలో చదివినాడు 1925 నుండి 1930 వరకు అతను మద్రాస్ లోని ప్రెసి డటటన్సీ కళాశాలలో మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నది చదువుకున్నారు ఆర్నాల్డ్ సోమర్ ఫైల్ యొక్క ఉపన్యాసం నుండి ప్రేరణ పొంది 1929 లో ది కాంటాక్ట్ అండ్ ది న్యూ స్టాటిక్స్ అని తన మొదటి పత్రాన్ని రాశారు అతను జూన్ 1930లో భౌతిక శాస్త్రంలో తన బ్యాచిలర్ డిగ్రీ బిఎస్సి ఆనర్స్ పొందినాడు జూలై 193 లో కేంద్ర విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్ అధ్యయనాలు చేయడానికి చంద్రశేఖర్ కు భారత ప్రభుత్వ స్కాలర్షిప్ లభించింది అక్కడ అతను ట్రినిటీ కళాశాలలో ప్రవేశం పొందినాడు చంద్రశేఖర్ తన మొదటి పత్రాన్ని పంపిన రాల్ఫు హెచ్ పావులర్ ఈ స్కాలర్షిప్ ను సాధించి పెట్టింది ఇంగ్లాండులో తన పర్యటనల సమయంలో చంద్రశేఖర్ శ్వేత మరుగుజ్జు నక్షత్రాలలోని క్షీణించిన ఎలక్ట్రానిక్ వాయువు యొక్క సంఖ్యాక యాంత్రిక శాస్త్రాన్ని అధ్యయనం చేస్తూ ఫౌలర్ యొక్క మునుపాటి పనికి సాపేక్షత సవరణలను అందించినాడు క్రింద లెగసి చూడండి వ్యక్తిగత జీవితం 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన సివి రామన్ గారి మేనల్లుడు చంద్రశేఖర్ చంద్రశేఖర్ 1936 సెప్టెంబర్ లో లలిత దురై స్వామి వివాహం చేసుకున్నాడు ప్రెసి డటటన్సీ కళాశాలలో తోటి భౌతిక శాస్త్ర విద్యార్థినిగా ఆమెను కలిసినాడు మేరీ క్యూర్ మరియు భారతదేశం సివి రామన్ కు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రధానం చేయడం పట్ల ఆమెకున్న ఆసక్తి నుండి దురై స్వామికి భౌతిక శాస్త్రం పై ఉత్సాహం ప్రధానంగా వచ్చింది ఆమె ఇంగ్లాండ్లో తన చదువును కొనసాగించాలని కోరుకుంది కానీ ఆమె తల్లి దీనికి అంగీకరించలేదు దీనివల్ల దురై స్వామి 1932లో

సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
ఎఫ్ఆర్ఎస్



పుట్టింది 19 అక్టోబర్ 1910

మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లేడీ విల్లింగ్ డన్ ట్రైనింగ్ కళాశాల నుండి ఎల్టి టీచింగ్ డిగ్రీ సంపాదించినారు ఆమె తరువాత కొన్ని సంవత్సరాలు వివిధ సంస్థలలో భౌతిక రసాయన శాస్త్రం గణితం మరియు శారీరక వి ద్యను బోధించినారు ఆమె 1934లో ప్రెసి డెల్సి కళాశాల నుండి భౌతిక శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ ని సంపాదించినారు స్వామి చివరికి తన భర్త తన పనిపై దృష్టి పెట్టడానికి వీలుగా ప్రధానంగా వారి ఇంటిని నిర్వహిస్తూ అతని వృత్తికి మద్దతు ఇవ్వడంపై దృష్టి పెట్టడానికి తన చదువును విడిచిపెట్టినారు చంద్రశేఖర్ 1953లో అమెరికా పౌరసత్వం పొందినాడు చాలామంది ఆయనను ఆప్యాయంగా సాలుకూలంగా ఉదారంగా నిరాడంబరంగా నిషితంగా పరిశీలించే వ్యక్తిగా మరియు చర్చకు సిద్ధంగా ఉండే వ్యక్తిగా భావించినారు అయితే మరి కొందరు ఆయనను ఏకాంతంగా ఉండే వ్యక్తిగా భయపెట్టే వ్యక్తిగా అసహనంగా మరియు శాస్త్రీయతర విషయాలలో మొండి వాడిగా మరియు తన పనిని ఎగతాళి చేసిన వారిని క్షమించని వ్యక్తిగా భావించినారు చంద్రశేఖర్ శాఖాహారి 1975లో గుండెపోటు నుండి బయటపడిన చంద్రశేఖర్ 1995లో చికాగో విశ్వవిద్యాలయ ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించినాడు ఆయనకు భార్య ఉన్నారు ఆమె, 2 సెప్టెంబర్ 2013న 102 సంవత్సరాల వయసులో మరణించినారు ఆమె సాహిత్యం మరియు ప్రాథయాత్ర శాస్త్రి సంగీతంలో శ్రద్ధగల విద్యార్థిని భగవద్గీత పై జరిగిన ఒక చర్చలో చంద్రశేఖర్ ఒకసారి ఇలా అన్నాడు నా తరువాత వ్యాఖ్యాల అపార్థం చేసుకోబడకుండా ఉండటానికి నా వ్యాఖ్యలకు ముందు నేను ఒక వ్యక్తిగత ప్రకటన చేయాలనుకుంటున్నాను నేను నన్ను నాస్తికుడిగా భావిస్తాను అతని ఇతర ప్రసంగాలలో కూడా ఇది చాలా సార్లు ధ్రువీకరించబడింది కామేశ్వర్ సి వాలి అతని మాటలను కూటంకిస్తూ ఇలా రాశారు నేను ఏ విధంగానూ మతపరమైన వ్యక్తిని కాదు నిజానికి నేను నన్ను నాస్తికుడిగా భావిస్తాను అక్టోబర్ 1987లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చంద్రశేఖర్ ఇలా అన్నారు అవును నేను నాస్తికుడిని అని అతనికి ఫోటో స్టోన్ కు తెలుసు మరియు అతను నాతో ఆ విషయాన్ని ఎప్పుడు ప్రస్తావించలేదు చంద్రశేఖర్ నాస్తిక వాద అభిప్రాయాల పట్ల గౌరవంతో అతని భార్య తనతో తెచ్చుకున్న దేవతల చిన్న మతపరమైన విగ్రహాలను ప్రదర్శించకుండా ఉంది ఈరోజు సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న స్విజర్లాండ్ యువతి నతాలి

**మహాన్ న్యూస్,దుబ్బాక, అక్టోబర్ :** తెలంగాణ బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులో సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో విదేశీరాలు అయిన సుజర్ ల్యాండ్ యువతి నతాలి పాల్గొని బతుకమ్మ ఆడారు.దుబ్బాక కు చెందిన ప్రమీల కొన్ని సంవత్సరాల నుండి స్విజర్లాండ్ లో ఉంటుంది. తెలంగాణలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు కావడంతో ప్రమీల తను తన స్వగ్రామమైన దుబ్బాకకు తన స్నేహితురాలైన నతాలిని దుబ్బాకకు తీసుకువచ్చి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా స్విజర్లాండ్ యువతి నతాలి మాట్లాడుతూ.. తన స్నేహితురాలైన ప్రమీల తనను సద్దుల బతుకమ్మ పండుగకు స్విజర్లాండ్ నుండి ఇండియాకు తీసుకువచ్చి దుబ్బాక కు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు.రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చడం బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం తనకు చాలా సంతోషాన్ని కలిగించిందని నతాలి అన్నారు. అనంతరం17 వార్డులోని మహిళలతో నతాలి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో కలిసి ఆమె బతుకమ్మ ఆడారు. బతుకమ్మ సంబరాల్లో 17వ వార్డు మహిళలు ఆమెతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషంగా పాల్గొన్నారు



# రోజున పెద్దలు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారి ఆధ్వర్యంలో జరుగు అలైబలై కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ మీ కర్నాటి




తేదీ, 22,10,2026, గురువారం రోజున గౌరవ పెద్దలు మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మాత్యులు మాజీ పార్లమెంటు సభ్యులు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అన్నగారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అలైబలై కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని అన్నగారి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలను కోరుకుంటూ దత్తన్న గారి అభిమానిగా బీసీ నాయకునిగా కర్నాటి మనోహర్ మహేశ్వరం హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఉదయం 10:30 కు ప్రారంభమవు కార్యక్రమానికి దత్తన్న గారి అభిమానులు మరియు అన్ని పార్టీల నాయకులు ముఖ్యంగా తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు వస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ మంత్రులు తెలంగాణ శాసనసభ్యులు తెలంగాణ శాసనమండలి సభ్యులు తెలంగాణ పార్లమెంటు సభ్యులు తెలంగాణ రాజ్యసభ సభ్యులు అన్ని పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తపరుస్తూ అన్న గారి అభిమాని కర్నాటి మనోహర్ మహేశ్వరం అన్ని పార్టీల కార్యకర్తలు మహిళా తల్లులు బిసి నాయకులు ఉద్యమ నాయకులు మేధావులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం తెలంగాణ వంటకాలతో తెలంగాణ రుచులు వెజిటేబుల్ మరియు నాన్ వెజ్ అనగా తెలంగాణ బోటి తెలంగాణ తలకాయలు కాళ్ల షోరువా రకరకాల వంటకాలతో అన్ని రకముల రుచులు అన్ని రకాల వంటలతో రుచికరమైన భోజనాలు ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో వేల సంఖ్యలో పాల్గొంటూ కార్యక్రమాన్ని దిగ్విజయ పరుస్తూ రకరకాల కళాకారులు డప్పు కళాకారులు డోలు కళాకారులు మరియు తెలంగాణ లో ఉన్నటువంటి సాంస్కృతిక కళాకారులు ఒగ్గు కళాకారులు గుస్సాడీ కళాకారులు చెంచు కళాకారులు గోండ్రు కళాకారులు లంబాడి కళాకారులు యావత్తు తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి ఒక్క సాంస్కృతిక కళాకారులు పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో మనమందరము పాల్గొని అన్నగారిని సంతోషపరుస్తూ మరియు అన్నగారు ఎనిమిది పదుల వయసులో కూడా సబ్బండ వర్గాలను ఒకే వేదికపై అలై బలై కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అన్నగారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొంటూ అందరూ కూడా అన్నగారిని కలుస్తూ అన్న గారి కూతురు బండారు విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో జరుగు ఈ కార్యక్రమానికి మహిళలు యువతులు యువకులు విద్యావంతులు మేధావులు కవులు కళాకారులు ఉద్యమ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయలక్ష్మి గారి ఆదిత్యము స్వీకరించి భోజనము చేసి పాత్రులు కావాలని కోరుకుంటూ బండారు దత్తన్న గారి అభిమానిగా వారికి నేను 1996లో న్యూఢిల్లీలో పార్లమెంట్ హౌస్ లో కలవడం జరిగింది అప్పటినుండి అన్నగారిపై నాకు అభిమానం అన్నగారు ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పలకరిస్తూ భుజము తట్టి అలైబలై తీసుకొని అందరిని సంతోష పరుస్తూ అందరికీ సాంప్రదాయ బద్ధమైన రుమాలు మెడలో వేసి అందరిని ఆనందపరుస్తున్న అన్నగారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు అన్నగారి కూతురు బండారు విజయలక్ష్మి గారికి కూడా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ విజయదశమి సందర్భంగా మరొక్కసారి అన్నగారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు పాదాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

# దుబాయ్లో అదృశ్యమైన వలస కార్మికుడు తమ్మరాసి సాయినాథ్ కుటుంబానికి అండగా నిలిచిన అధికారులు, ప్రవాసీ సంఘాల ప్రతినిధులు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 19-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్.ˇయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో అదృశ్యమైన వలస కార్మికుడు తమ్మరాసి సాయినాథ్ కుటుంబానికి మానవతా దృక్పథంతో అండగా నిలిచేందుకు నిర్మల్ జిల్లా కార్యాలయంలో ఈరోజు కార్యక్రమం ఒక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ సహాయ లేబర్ కమీషనర్ ఇప్ప ముత్యంరెడ్డి సాయినాథ్ కుటుంబంలోని ఇద్దరు చిన్నారులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ రాష్ట్ర సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల , సహాయ లేబర్ అధికారి రాజలింగు, జి డబ్ల్యూ ఏ సి యూ పే ఈ అధ్యక్షులు గడ్చంద నరేందర్, గల్ఫ్ రిటని ఫాసియోద్దిన్ పాల్గొన్నారు. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లి అదృశ్యమైన కార్మికుల కుటుంబాలు అనేక ఆందోళనలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదనను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సహాయ లేబర్ కమీషనర్ ముత్యంరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా తండ్రి ఆచూకీ తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నారులకు కార్మిక శాఖ అధికారి అండగా నిలవడం అభినందనీయమని స్వదేశ్ పరికిపండ్ల పేర్కొన్నారు. తమ్మరాసి సాయినాథ్ కుటుంబ సభ్యులు తమ్ముడు సతీష్, భార్య, పిల్లలు ఉన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

# పాండురంగ శాస్త్రి అత్త వాలే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

పాండురంగ శాస్త్రి అథావ లే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 19 అక్టోబర్ 1920 రోజున మరణము 25 అక్టోబర్ 2003 రోజున దాదా దాదాజీ మరాఠీలో పెద్ద సోదరుడు అని కూడా పిలువబడే వారు ఒక భారతీయ కార్యకర్త తత్వవేత్త ఆధ్యాత్మిక నాయకుడు సాంఘిక విప్లవకారుడు మరియు మత సంస్కర్త ఈయన 1954లో స్వాధ్యాయ పరివార్ స్వాధ్యాయ కుటుంబం ను స్థాపించినాడు సాధ్యాయ అనేది భగవద్గీత ఆధారంగా రూపొందించబడిన ఒక స్వీయ అధ్యయన ప్రక్రియ ఇది భారతదేశంలోని దాదాపు, 100,000, గ్రామాలకు అమెరికా ఐరోపా మధ్యప్రచ్యం ఓషియానియా మరియు ఇతరస్య దేశాలకు వ్యాపించింది ఐదు మిలియన్ల మంది అనుచరులను కలిగి ఉంది ఈయన భగవద్గీత వేదాలు మరియు ఉపనిక్తులపై చేసిన ప్రసంగాలకు ప్రసిద్ధి చెందినాడు పుట్టింది 19 అక్టోబర్ 1920 రోజున రోహన్ బొంబాయి ప్రెసి డటటన్సీ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 25 అక్టోబర్ 2003 వయసు 83 సంవత్సరములు మరణ స్థలం బాంబే మహారాష్ట్ర భారతదేశం ఇతర పేరు దాదాజీ ప్రసిద్ధి చెందింది స్వాధ్యాయ పరివార్ కార్యకర్త తత్వవేత్త ఆధ్యాత్మిక గురువు ఆధ్యాత్మిక నాయకుడు జీవిత భాగస్వామి నిర్మల అత్తయ్య అవధాలే పిల్లలు జయశ్రీ తల్వాల్కర్ ధనశ్రీ శ్రీనివాస్ తల్వాల్కర్ అవార్డులు 1999 పద్మ విభూషణ్ 1997 టెంపుల్ టర్న్ బహుమతి 1996 రామన్ మెగాసే అవార్డు 1996 ఇందిరాగాంధీ జాతీయ సమైక్య పురస్కారం 1992 లోకమాన్య తిలక్ జాతి అవార్డు 1986 దేవుని దర్శనం బాల్యం పాండురంగ శాస్త్రి అధ వాలే 19 అక్టోబర్ 1920 రోజున భారతదేశంలోని మహారాష్ట్ర కొంకన్ లోని రోహ గ్రామంలో ఒక చిత్ పవన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు ఆయన సంస్కృత ఉపాధ్యాయుడు వైద్యనాథ్ శాస్త్రి అటవాలే మరియు అతని భార్య పార్వతి అధవాలే దంపతులకు జన్మించిన ఐదుగురు పిల్లలలో ఒకరు అధవాలకు 12 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అతని తండ్రి ఆ బాలుడు కోసం ఒక స్వతంత్ర విద్యా విధానాన్ని ఏర్పాటు చేసినాడు ఈ విధంగా అధవాలకు ప్రాచీన భారతదేశంలోని తక్కువ పద్ధతిని చాలా పోలి ఉండే విధానంతో బోధించినాడు 1942లో అతను బొంబాయి లోని మదన్ భాగులో ఉన్న శ్రీమద్ భాగవద్గీత పాఠశాలలో ప్రసంగాలు ఇవ్వడం ప్రారంభించినాడు ఈ కేంద్రాన్ని అతని తండ్రి 1926లో స్థాపించినాడు అధవలె 14 సంవత్సరాల పాటు రాయల్ ఆసియాటిక్ లైబ్రరీలో శ్రద్ధగా చదువుకున్నాడు చిన్న వయసులోనే అతను మార్క్స్ తత్వశాస్త్రం నుండి వైట్ హెడ్ రచనల వరకు ప్రాచీన భారతీయ తత్వశాస్త్రం వరకు ప్రతి నాన్ ఫిక్షన్ సాహిత్యాన్ని చదివినట్లు ప్రసిద్ధి చెందినాడు

1954లో అతను జపాన్లో జరిగిన రెండవ ప్రపంచ తత్వవేత్తల సదస్సుకు హాజరయ్యాడు అక్కడ అధవా లే వైదిక ఆదర్శాల భావనలను మరియు భగవద్గీత బోధనలను సమర్పించినారు చాలామంది పాల్గొన్నారు అతని ఆలోచనలతో ప్రభావితులయ్యారు కానీ అటువంటి ఆదర్శాలు భారతదేశంలో ఆచరణలో పెట్టబడుతున్నాయి అనడానికి రుజువు కావాలని కోరారు నోబెల్ బహుమతి గ్రహీత భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ ఆర్థర్ హోలీ కంప్టన్ అధవా లే ఆలోచనలతో ప్రత్యేకంగా ఆకర్షితులయ్యారు మరియు అతను తన ఆలోచనలను వ్యాప్తి చేయగల యునైటెడ్ స్టేట్స్ లో లాభదాయకమైన అవకాశాన్ని అందించినాడు మర్యాదపూర్వకంగా తిరస్కరించినాడు తన స్వదేశమైన భారత దేశంలో తాను సాధించాల్సింది చాలా ఉందని అక్కడ వైదిక ఆలోచనలను మరియు భగవద్గీత సందేశాన్ని శాంతియుతంగా ఆచరిస్తూ వ్యాప్తి చేస్తున్న ఒక ఆదర్శ సమాజాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలని తాను ప్రణాళిక వేసుకున్నానని చెప్పినాడు స్వాధ్యాయ పరివార్ అసలైన వైదిక ధర్మ తత్వమే ఈ ఉద్యమానికి ఆధారం 1978లో భారత దేశంలో స్వాధ్యాయ పరివారం స్థాపించబడింది దీని అనుచరులు ప్రతి ఆదివారం సమావేశం అవుతారు అక్కడ ప్రార్థనలు చేస్తారు మరియు అధవాలే వైదిక ధర్మం గురించి బోధిస్తున్న వీడియో రికార్డింగ్ను ప్రదర్శిస్తారు ఆత్మ అధ్యయనం అని స్థూలంగా అనువాదించబడే స్వాధ్యాయ అనేది వైదిక తత్వశాస్త్రంపై ఆధారపడిన ఒక ప్రక్రియ మరియు ఈ పరివార్ సభ్యులను స్వాధ్యాయులు అని పిలుస్తారు సంవత్సరాలుగా అదవాలి అనుచరులు కుల సామాజిక ఆర్థిక అడ్డంకులు మరియు మతపరమైన విభేదాలను అధిగమించి భగవద్గీతలోని అంతర్లీన దైవం మరియు భగవంతుని విశ్వప్రేమ భావాలను లక్షలది మంది ప్రజలకు అందించారు ఆధా వాలే స్వయంగా 10,000 గ్రామాలను కాలినడకన మరియు హత్య సైకిల్ పై సందర్శించినాడు మరియు అతని సోదర సోదరీమణులు స్వాధ్యాయులు స్వయంగా ఇంటింటికి వెళ్లి కుటుంబాలతో నిస్వార్థ సంబంధాలను ఏర్పరచుకొని గీతా బోధనలను వ్యాప్తి చేస్తున్నారు ఆయన అనుచరులు భారతం దేశవ్యాప్తంగా సుమారు లక్ష గ్రామాలను మరియు ప్రపంచవ్యాప్తంగా కనీసం 34 దేశాలకు విస్తరించినారు ఈ గ్రామాలలో కెనడాలోని అంటిగోనిష్ ఉద్యమాన్ని కొంతవరకు పోలి ఉండే సామూహిక దైవిక శ్రమ భక్తి స్ఫూర్తితో అధవాలే దైవ కేంద్రీకృత భక్తి ద్వారా సామాజిక క్రియాశీలతను పెంపొందించడానికి వివిధ ప్రయోగాలను ప్రయోగాలను ప్రారంభించాడు విశ్వకర్త సృష్టికర్త అనే సూత్రం కింద ఐక్యమైన ప్రపంచ కుటుంబాన్ని సృష్టించడం ద్వారా ప్రపంచ సమస్యలను నిర్మూలించాలని అర్థవాలే ఆశయాన్ని నెరవేర్చడమే సాధ్యుల లక్ష్యం భగవద్గీత యొక్క విశ్వవ్యాప్త స్వభావం దానిని మానవాళి మొత్తానికి మార్గదర్శిగా

పాండురంగ్ శాస్త్రి అథవాలే



పుట్టింది 19 అక్టోబర్ 1920

నిలబెడుతుందని ఆయన భావించినాడు అందువల్ల దాని ఆలోచనలను చివరి వ్యక్తికి చేరాలి నేడు కరేబియన్ అమెరికా ఆసియా యూరప్ ఆస్ట్రేలియా న్యూజిలాండ్ మధ్యప్రచయం మరియు ఆఫ్రికా తో సహా 35 పైగా దేశాలలో నివాసయోగ్యమైన ప్రతి కండంలోనూ లక్షలాదిమంది అనుచరులను చూడవచ్చు దేవుని దైవిక వ్యక్తిత్వం కింద విశ్వ సోదర భావం అనే రేవడెండు ఆధవాలే గారిని కథను పూర్తి చేయడమే స్వాధ్యాయ పరివార్ యొక్క గేయంగా ఉంది మరణము దాదాజీ 83 సంవత్సరాల వయసులో 25 అక్టోబర్ 2003న భారతదేశంలోని బొంబాయిలో గుండెపోటుతో మరణించినాడు ఆయనకు 26 అక్టోబర్ సాయంత్రం తానే జిల్లాలో తత్వజ్ఞాన్ విద్యాపీఠంలో అంత్యక్రియలు జరిపినారు అక్కడ లక్షలాదిమంది సంతాపకులు 24 గంటల పాటు ఆయనకు నిర్వాహన అర్పించి తదనంతరం ఆయన అస్థికలను ఉజ్జయిని పుష్కర్ లో హరిద్వార్ కురుక్షేత్ర గయా జగన్నాథ్ పూరి మరియు చివరగా రామేశ్వరంలో నిమజ్జనం చేసినారు ఈరోజు పాండురంగ శాస్త్రి అధవాలే గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్స్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఇబ్రహీంపట్నంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి









**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్** తెలంగాణ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు -- ఆధునిక సాంకేతికత, ప్రజల భద్రత, మెరుగైన పోలీసు సేవలకు ప్రాధాన్యం ముఖ్యమంత్రికి పోలీసుల గౌరవ వందనం -- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కమిషనరేట్ కార్యాలయాన్ని పరిశీలించిన సీఎం ముఖ్యమంత్రికి స్వాగతం పలికి, కమిషనరేట్ ప్రాంగణాన్ని స్వయంగా చూపించిన పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ ప్రారంభోత్సవానికి డీజీపీ సీ.వీ. ఆనంద్, డీజీ అభిలాషా బిష్ట్, డీజీపీ మహేశ్ భగవత్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి ఇబ్రహీంపట్నం । 19 అక్టోబర్ 2026: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో విస్తారమైన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, వేగవంతమైన పోలీసు సేవలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోలీసు వ్యవస్థను మరింత మెరుగుపరచడంలో ఈ కమిషనరేట్ కీలక పాత్ర పోషించనుంది. కమిషనరేట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి పోలీసు బలగాలు ఘనంగా గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) సమర్పించాయి. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి కమిషనరేట్ ప్రాంగణమంతా తిరిగి, కార్యాలయాన్ని స్వయంగా చూపించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సీ.వీ. ఆనంద్, ఐపీఎస్; ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్, డీజీ శ్రీమతి అభిలాషా బిష్ట్, ఐపీఎస్; లా అండ్ ఆర్డర్ డీజీపీ శ్రీ మహేశ్ ఎం. భగవత్, ఐపీఎస్; ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్; జాయింట్ పోలీస్ కమిషనర్ శ్రీమతి జి. చందనా దీప్తి, ఐపీఎస్ పాల్గొన్నారు.
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకరయ్య, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ కూడా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వీరితో పాటు అన్ని జోన్ల డీసీపీలు, ఇతర సీనియర్ పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది కార్యక్రమానికి హాజరయ్యారు. ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో మరింత పటిష్టమైన పోలీసు వ్యవస్థ తెలంగాణ ప్రభుత్వం 2025 డిసెంబర్‌లో సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని కొన్ని ప్రాంతాలను పునర్వ్యవస్థీకరించి ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేసింది.
ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించడం, నేరాల నియంత్రణ, పోలీసు పర్యవేక్షణను మెరుగుపరచడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం ఈ కమిషనరేట్ ప్రధాన లక్ష్యాలు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు ఈ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఫ్యూచర్ సిటీ విస్తరణకు అనుగుణంగా ఇటీవల ప్రభుత్వం పోలీసు వ్యవస్థను మరింత పునర్వ్యవస్థీకరించింది. అదనపు పోలీస్ జోన్లు, డివిజన్లతో పాటు మహిళా పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. దీని ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడనుంది.
ఆధునిక టెక్నాలజీతో ఫ్యూచర్ సిటీ పోలీసింగ్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ నాయకత్వంలో ఫ్యూచర్ సిటీ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఆధారాల విశ్లేషణ, ఆధునిక నేర పరిశోధన పద్ధతులు, మహిళల భద్రత, నేరాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పోలీసు సిబ్బందికి అధునాతన శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 210 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది ఏఐ ఛాంపియన్స్ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించే లక్ష్యంతో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభం కావడం తెలంగాణలో ఆధునిక పోలీసు వ్యవస్థ బలోపేతానికి మరో ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

# ముగిసిన బతుకమ్మ సంబరాలు.... నేటి దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు

జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యం లో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ,

నేటి దసరా వేడుకలకు సిద్దమైన అంబేద్కర్ స్టేడియం

సంగారెడ్డిలో దసరా వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు

అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

వేదిక, సౌండ్, సీటింగ్ ఏర్పాట్లపై నిర్వాహకులకు పలు సూచనలు

రావణ దహనం, బాణాసంచా కాల్చే సమయంలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశంలి

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :19** సంగారెడ్డి లో సద్దుల బతుకమ్మ సంబురాలు ముగిశాయి.. ఇక దసరా ఉత్సవాల సందడి మొదలైంది. బతుకమ్మ వేడుకలతో పూల పరిమళాలు వెదజల్లిన సంగారెడ్డి పట్టణం ఇప్పుడు విజయదశమి వేడుకలకు ముస్తాబవుతోంది. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా ముగియగా అంబేద్కర్ స్టేడియంలో దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కింది బజార్ చెరువు కట్టపై ఎనిమిది టన్నుల పూలతో ఏర్పాటు చేసిన 32 అడుగుల మహా బతుకమ్మ, ఆరు వేదికలపై మహిళల ఆటపాటలు, కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది మంది మహిళల సందడితో బతుకమ్మ సంబురాలు ముగిశాయి. దసరా ఏర్పాట్లపై జగ్గారెడ్డి ప్రత్యేక దృష్టి సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న దసరా వేడుకల ఏర్పాట్లను సోమవారం రాత్రి జగ్గారెడ్డి స్వయంగా పరిశీలించారు. స్టేడియం అంతటా కలియతిరుగుతూ వేదిక నిర్మాణం, సౌండ్ సిస్టమ్, ప్రేక్షకుల సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వేడుకలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన వేదిక ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు వివరించారు. సామాన్య ప్రజలు సైతం కార్యక్రమాలను సౌకర్యవంతంగా వీక్షించేలా సీటింగ్ ఉండాలని సూచించారు. చివరి వరుసకూ స్పష్టంగా వినిపించేలా సౌండ్ దసరా ఉత్సవాల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు స్టేడియంలోని ప్రతి ఒక్కరినీ అలరించేలా ఏర్పాట్లు ఉండాలని జగ్గారెడ్డి సూచించారు. ముఖ్యంగా వేదికపై నుంచి వచ్చే శబ్దం స్టేడియం చివరి వరుసలో కూర్చున్న వ్యక్తికి సైతం స్పష్టంగా వినిపించేలా అత్యాధునిక సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన భారీ రావణాసురుడి ప్రతిమను జగ్గారెడ్డి పరిశీలించారు. రావణ దహనం నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై నిర్వాహకులతో చర్చించారు. రావణ దహనాన్ని తిలకించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దసరా వేడుకల్లో భాగంగా కాల్చేందుకు సిద్ధం చేసిన బాణాసంచాను పరిశీలించారు. బాణాసంచా కాల్చే సమయంలో భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వీక్షకులకు సురక్షిత దూరంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. గత మూడు దశాబ్దాలుగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి ప్రతిమ దహనం, ఆకట్టుకునే బాణాసంచా ప్రదర్శనలు, ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి. బతుకమ్మ సంబురాలతో ఇప్పటికే పండుగ శోభను సంతరించుకున్న సంగారెడ్డి పట్టణంలో దసరా వేడుకలను సైతం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా



సాగుతున్నాయి. బతుకమ్మ పాటల సందడి ముగిసిన వెంటనే విజయదశమి వేడుకల హడావుడి మొదలవడంతో పట్టణంలో పండుగ వాతావరణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు జార్జ్, బొంగుల రవి,కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీహరి, బెస్త నగేష్ తదితరులు పాల్గొన్నారు

## మోకిలలో కోలాహలంగా బతుకమ్మ సంబరాలు అలరించిన కళాబృందం ఆటపాటలు!

అంబరాన్నంటిన మోకిల బతుకమ్మ సంబరాలు పాల్గొన్న పిఏసిఎస్ ఛైర్మన్, సర్పంచ్!



**చేవెళ్ల అక్టోబర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్** శంకర్పల్లి మండలంలోని మోకిలా గ్రామంలో ఆదివారం నాడు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మోకిలా పిఏసిఎస్ ఛైర్మన్ గౌండ్ర సత్యం, సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ ల ఆధ్వర్యంలో నడవకట్టు దగ్గర ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి తీసుకవచ్చి, ఎంతో ఉత్సాహంగా ఆటపాటలతో వేడుకలను జరుపుకున్నారు. కళాబృందం భూతం రమేష్ వారి ఆటపాటలు, కోలాటాలతో మహిళలను ఎంతో ఉత్సాహపరిచారు. మహిళలు మరియు యువతులు కోలాటాలు ఆడుతుంటే మోకిలా గ్రామం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

